హైదరాబాద్ వార్త

కనువిందు చేసిన భరతనాట్య నృత్యవిభావరి

చిన్నారుల నృత్యవిభావరిలో దృశ్యాలు

రవీంద్రభారతి, జులై 8 ప్రభాతవార్త : ప్రముఖ సాంస్కృతిక సంస్థ కనకదుర్గ నృత్యవిభావరి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యురాలు, సంస్థ డైరెక్టర్ ప్రఖ్యాత నాట్యగురువు నిర్మలా ప్రభాకర్ నిర్వహణలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో సంస్థ 42వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థ శిష్యకుసుమాల భరతనాట్య నృత్యవిభావరి కనువిందుగా సాగింది. సారిపల్లి కొండలరావు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కోలేటి దామోదర్, విశిష్ట అతిథులు డా. మామిడి హరికృష్ణ, ఆచార్య భట్టురమేష్, నాట్యగురువులు అంజిబాబు, భాగవతుల సేతురాం తదితరులు పాల్గొని లయన్ నిర్మలా ప్రభాకర్‌ను, ఆహూతులను మంత్రముగ్ధులను చేసిన చిన్నారి కళాకారులు ఐశ్వర్య, సంహిత, సహస్ర, అక్షర, అనన్య, హర్షిణి, జయని, లత, కృతిక, కౌశిక, కీర్తి, అద్వైత, అస్మిత, రితిక తదితర చిన్నారులు అత్యంత అద్భుతంగా ప్రదర్శించిన దశావతారం, అష్టపది, తిల్లాన, మహేశ్వరి అంశాలలో దుర్గస్తుతి, భావములోన బాహ్యమునందున అంశాలపై చిన్నారుల ఆమోఘ ప్రదర్శనను శ్లాఘించి జ్ఞాపికలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

జ్వరం ...జాగ్రత్త..!

-అన్ని జ్వరాలకు ఒకే రకమైన లక్షణాలు
-ఆసుపత్రులకు పరుగులు తీస్తున్న బాధితులు
-భయం వద్దు..జాగ్రత్తలే ముఖ్యమంటున్న వైద్యులు

ఫీవర్ ఆస్పత్రిలో ఓపి కార్డు కోసం బారులుతీరిన రోగులు

హైదరాబాద్, జూలై 8 ప్రభాతవార్త

వాతావరణంలో మార్పుల కారణంగా నగరంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. జ్వరాలన్నింటికీ లక్షణాలు ఒకేలా ఉండటంతో ఏది ఏ జ్వరమో తెలియక తికమకపడుతున్నారు. వాతావరణంలో మార్పుల కారణంగా నగరంలో టైఫాయిడ్, డెంగ్యూ, జలుబు, దగ్గు తదితర విష జ్వరాలు ప్రబలుతున్నాయి. అలాగే కరోనా కేసులు కూడా నిలకడగా సాగుతున్నాయి. దీంతో ఏది ఏ జ్వరమో తెలియక నగరవాసులు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. వారం రోజులుగా నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు వస్తున్న రోగుల్లో సీజనల్ వ్యాధుల బాధితులే ఎక్కువగా ఉంటున్నారు. ప్రస్తుతం వాతావరణంలో దోమలు కుట్టడం వల్ల డెంగ్యూ, చిగున్‌గున్యా తదితర వైరల్ ఫీవర్ వస్తుంటాయి. తాగునీటి వనరులు, ఆహార పదార్థాలు కలుషితం కావడం వల్ల టైఫాయిడ్, డెంగీ వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి.

సీజనల్ వ్యాధులు ప్రబలడానికి ప్రధాన కారణం అపరిశుభ్రత, దోమలే. ప్రస్తుతం నగరంలో అడపాదడపా చిరు జల్లులు కురుస్తున్నందున బస్తీలు, కాలనీలలో పారిశ్య పరిస్థితులు ఆధ్వాన్నంగా తయారయ్యాయి. మురుగు కాల్వల్లో మురికినీరు నిల్వ పేరుకుపోయి వాటి నుంచి దోమల బెడత ఎక్కువవుతోంది. దోమలు కుట్టడం వల్ల డెంగ్యూ, చికున్‌గున్యా, మొదడువాపు వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదముంది. మరోవైపు వర్షపు నీటితో తాగునీటి వనరులు కలుషితమవుతున్నాయి. నగరంలోని బస్తీలు, కాలనీలతోపాటు శివారు ప్రాంతాలు, శివారు మున్సిపాలిటీల్లో రాత్రి పూట పాగింగ్ చేయాలి. ముఖ్యంగా బోడుప్పల్ వంటి మున్సిపల్ కార్పొరేషన్‌లో పాగింగ్ చేయడం లేదు. ఎక్కడైన డెంగ్యూ కేసులు నమోదైతే ఆయా ప్రాంతాలకు వెళ్లి ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించాలి. రోడ్లపైన బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారాలు పేరుకుపోకుండా చూడాలి. మురుగు కాల్వల్లో పూడిక తీత చేపట్టాలి. దోమల లార్వాను తినే చేపలను (గుబూజియా చేపలు) నీరు నిల్వ ఉన్నచోట్ల వదలాలి. కానీ ఈ కార్య క్రమాలేవి సక్రమంగా జరగట్లేదు. సమస్య తీవ్రమైనప్పుడే అధికారులు హడావుడి చేస్తున్నారు. ఒకవైపు కరోనా మరోవైపు సీజనల్ వ్యాధులు వేధిస్తున్న ఈ తరుణంలోనైనా ప్రభుత్వ యంత్రాంగం స్పందించాలి.

ఇంటిలోపల, ఆవరణలో ఎక్కడా వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ఖాళీ కొబ్బరిబొండాలు, విరిగిపోయిన పెంకులు, పూల కుండీల్లో నీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇంట్లో నిల్వ నీళ్లను ఎప్పటికప్పుడు పారబోసి పాత్రలను శుభ్రంగా కడిగి బోర్లించాలి. ఇంటిని, పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలి. పగటిపూటకుట్టే డెంగ్యూకు కారణమయ్యే ఏడిస్ ఈజిప్ట్ దోమ ఇంట్లో నిల్వ ఉన్న మంచి నీళ్లలో గుడ్లు పెట్టి వెళ్తుంది. ఈ దోమల వ్యాప్తిని నిరోధించడానికి ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా భావించాలి. పాత టైర్లు, ఖాళీ కొబ్బరిబొండాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. వంటింట్లో పాత్రలను ఎప్పుడూ పొడిగానే ఉంచాలి. వాటర్ కూలర్లలో నీటిని ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలి. అలా మార్చడానికి వీలు కానప్పుడు కొన్ని చుక్కల కిరోసిన్ లేదా డీజిల్ గానీ ఆ నీటిలో కలపాలి. అనవసరమైన పాత్రల ను పెరటి నుంచి ఆటకలపై నుంచి తీసివేయాలి. మురుగు కాల్వల్లో నీరు నిలిచిపోకుండా నిత్యం పారేలా చర్యలు చేపట్టాలి. నీరు నిల్వ ఉంటే ట్యాంకులపై మూతలు బిగుతుగా పెట్టాలి. సెప్టిక్ ట్యాంకులపై మూతవేసి ఉంచాలి. చెత్తాచెదారాలను ఎప్పటికప్పుడు పారవేయాలి. దోమల ఇంట్లోకి ప్రవేశించకుండా కిటికీలకు తలుపులకు దోమతెరలు ఏర్పాటు చేసుకోవాలి. మస్కిటో కాయిల్స్ లేదా బ్యాట్లను వాడవ చ్చు. నిద్రించే చోట దమోతెరలు కుట్టకోవాలి. శరీరాన్ని కప్పి ఉండేలా దుస్తులను ధరించాలి.

భావితరాల కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటండి
- మంత్రి పొన్నం ప్రభాకర్

రామంతాపూర్‌లో మొక్కలు నాటుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ అమ్రపాలి తదితరులు

ఉప్పల్, జూలై 8 ప్రభాతవార్త : భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో భారీ ఎత్తున వన మహోత్సవం కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్‌తోపాటు, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటి మేయర్ ఎం.శ్రీలతరెడ్డి, గ్రేటర్ కమిషనర్ కాట అమ్రపాలి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు కక్కిరేణి చేతన, బన్నాల గీత, మందముల రజితరెడ్డి, ప్రభుదాస్, బొంతు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేపట్టిన ప్రజల సహకారం లేకుంటే విజయవంతం కావని, ప్రజలు చిత్తశుద్ధితో వన మహోత్సవంలో పాల్గొనాలని సూచించారు. వచ్చే పదేళ్లలో భారీ ఎత్తున మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. గతంలో నాటిన మొక్కలపై పిట్టలు గూళ్లు కూడా పెట్టలేదని, అటవీశాఖ ఆధ్వర్యంలో సమాజానికి మంచి చేసే మొక్కలు తీసుకుని వచ్చి పెంచుతామన్నారు. గతంలో జరిగిన విషయాలపై తాను మాట్లాడదలుచుకోలేదన్నారు. ప్రస్తుతం 60లక్షల మొక్కలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యుల పేరుతో మొక్కలు నాటాలని ఆయన సూచించారు. నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రేటర్ పరిధిలోని అన్ని సర్కిల్‌లలో నేటి నుంచి వన మహోత్సవం చేపడుతున్నామని, నిర్ణయించిన పాయింట్ల నుంచి మొక్కలు అందజేస్తామని తెలిపారు. విద్యుత్ స్థంభాల కింద ఉన్న చెట్లు కొట్టకుండా విద్యుత్ శాఖకు తగు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. స్థంభాలు లేని ప్రాంతంలోనే మొక్కలు పెంచాలని సూచించారు. ఈసందర్భంగా నియోజకవర్గం సమస్యలపై ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ యుబిడి డా.సునందరెడ్డి, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, యుబిడి డైరెక్టర్ శ్రీనివాసారావు, డిప్యూటి డైరెక్టర్ చంద్రశేఖర్, వివిధ సర్కిల్ డిప్యూటి కమిషనర్లు, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్విగ్గీ డెలివరీ బాయ్స్‌గా పనిచేస్తూ ఒకరికొకరు పరిచయం...
-ఐదుగురు యువకులు ముఠాగా ఏర్పడి బైకుల దొంగతనం
- రూ.35 లక్షల విలువైన 16బైకులు స్వాధీనం

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఏడిసిపి జయరాం, ఏసిపి శ్రీకాంత్ తదితరులు

గచ్చిబౌలి, జూలై 8 ప్రభాతవార్త

అందరూ బ్రతుకుదెరువు కోసం నగరానికి వచ్చిన యువకులే... స్విగ్గిలో డెలివరీ బాయ్స్‌గా పనిచేసే క్రమంలో ఐదుగురు యువకుల మధ్య పరిచయం ఏర్పడింది. డెలివరీ బాయ్ జీతంతో జల్సాలు చేయలేమని దొంగతనాలకు పథకం వేశారు. హైటెక్‌సిటీ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో ఖరీదైన బైకు దొంగతనాలు చేయడం ప్రారంభించారు. దొంగిలించిన బైకులు మొత్తం ఓ గోడౌన్‌లో నిలువ ఉంచి, ఆంధ్రాకు తరలించే పథకం వేస్తుండగా, పోలీసుల చేతికి చిక్కారు. ఖరీదైన బైకులను చోరీ చేస్తున్న ఐదుగురు యువకులతో కూడిన ముఠాను అరెస్టు చేసిన గచ్చిబౌలి పోలీసులు వారి వద్ద నుంచి 35లక్షల విలువైన 16 బైకులను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం మాదాపూర్ డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏడిసిపి జయరాం, ఏసిపి శ్రీకాంత్‌లు ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించారు..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా తనుకుకు చెందిన దేవకిషోర్(20), కడియాల వీరవెంకటసత్య నారాయణ(21), క్రిష్ణాజిల్లా కైకలూరుకు చెందిన బాలె దిలీప్(19)తో పాటు తూర్పు గోదావరి, విశాఖపట్నం జిల్లాలకు చెందిన ఇద్దరు మైనర్లు కొన్ని రోజుల క్రితం నగరానికి వలస వచ్చారు. వీరు గతంలో స్విగ్గి డెలివరీ బాయ్స్‌గా పనిచేస్తున్న క్రమంలో ఐదుగురి మధ్య స్నేహం ఏర్పడింది. డెలివరీ బాయ్ వేతనాలతో జల్సాలు చేయలేమని దొంగతనాలు చేసేందుకు పథకం వేశారు. దేవకిషోర్ బైక్ మెకానిక్ పని చేస్తుండడంతో ఖరీదైన బైకులు చోరీ చేయసాగారు. పగటిపూట రెక్కీ నిర్వహించి, రాత్రి సమయంలో బైకుల దొంగతనాలు చేయసాగారు. ప్రైవేటు హాస్టళ్లు, ఇళ్లు, కార్యాలయాల ముందు పార్కు చేసిన వాహనాలు, సిసి కెమెరాలు లేని ప్రదేశాలను గుర్తించి బైకులు చోరీ చేయసాగారు. రెండు నెలల వ్యవధిలోనే 16 బైకులను చోరీ చేశారు. తాళం వేసి ఉన్న బైకులను గుర్తించి హ్యాండిల్ విరగగొట్టడం, అక్కడి నుంచి బైక్‌ను తోసుకుంటూ వెళ్లి తమ స్థావరంలో దేవకిషోర్ కొత్త తాళాలు బిగించడం చేయసాగారు. ఈ విధంగా గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో 6, కెపిహెచ్‌బిలో 8, మాదాపూర్‌లో 1, మియాపూర్‌లో 1 బైక్‌ను రెండు నెలల వ్యవధిలో చోరీ చేశారు. దొంగిలించిన బైకులను మొత్తం కొండాపూర్ రాఘవేంద్రకాలనీలో ఉన్న ఓ గోడౌన్‌లో భద్రపరిచారు. నగరంలో సదరు బైకులను విక్రయించేందుకు ప్రయత్నించగా, దృవీకరణ పత్రాలు లేకపోవడంతో ఎవ్వరూ కొనుగోలు చేయలేదు. దీంతో ఓ ట్రక్కు ద్వారా మొత్తం బైకులను ఆంధ్రాకు తరలించి, అక్కడ తక్కువ ధరకు విక్రయించాలని పథకం వేశారు. కాగా దొంగిలించిన బైకుపై ప్రయాణం చేస్తుండగా, వాహనాల తనిఖీ చేస్తున్న గచ్చిబౌలి పోలీసులకు పట్టుబడ్డారు. అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించగా, మొత్తం 16బైకుల చోరీ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో దేవకిషోర్, సత్యనారాయణ, దిలీప్‌లతో పాటు మరో ఇద్దరు మైనర్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 35లక్షల విలువైన 16 బైకులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో గచ్చిబౌలి ఇన్స్‌పెక్టర్ ఆంజనేయులు, డిఐ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయంలో చోరీకి పాల్పడిన ఇద్దరు దొంగల అరెస్టు

కుత్బుల్లాపూర్, జూలై 8 ప్రభాతవార్త : దేవాలయంలో చోరీకి పాల్పడి గర్భగుడిలోని గళ్లాను పగలగొట్టి చోరీకి పాల్పడిన ఇద్దరు నిందితులను జీడిమెట్ల పోలీసులు అరెస్టుచేశారు. జీడిమెట్లలో గల నల్లపోచమ్మదేవాలయంలో దొంగతనానికి పాల్పడ్డఇద్దరు దొంగలు తప్పించుకుని తిరుగుతున్నారు. ఈవిషయమై సమీపంలోగల సిసి కెమెరాల ఆధారంగా ఆలయంలో దొంగలనానికి పాల్పడిన వారుగా గుర్తించిన న్యూఎల్‌బినగర్‌కు చెందిన కె.సంజయ్(25), బి.ఉమేశ్(23)ను అరెస్టు చేసి వారివద్దనుండి గుడిలో నుండి దొంగిలించిన రెండువేల రూపాయలను స్వాదీనంచేసుకున్నారు.

తలసాని కుటుంబ సభ్యులను పరామర్శించిన గవర్నర్ బండారు దత్తాత్రేయ

తలసాని శంకర్ యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

కంటోన్మెంట్, జూలై 8 ప్రభాతవార్త: మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ పరామర్శించారు. గత నెల 10వ తేదీన శ్రీనివాస్ యాదవ్ సోదరుడు, మోండా మార్కెట్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ మరణించగా సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని రాధిక కాలనీలో శంకర్ యాదవ్ నివాసానికి చేరుకొని ఆయన చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను, శంకర్ యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, బిజెపి నాయకులు చీర శ్రీకాంత్, ఆకుల నాగేశ్, శంకర్ యాదవ్ సోదరులు నర్సింగ్ యాదవ్, మహేశ్ యాదవ్, ధర్మేందర్ యాదవ్, స్కైలాబ్ యాదవ్, శివలాల్ యాదవ్‌లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనల్లపోచమ్మ-మహంకాళి దేవి బోనాల ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

శ్రీనల్లపోచమ్మ-మహంకాళి దేవి బోనాల ఉత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రులు.

మెహిదీపట్నం, జులై 08, ప్రభాతవార్త : కార్వాన్ నట్రాజ్‌నగర్ శ్రీ నల్లపోచమ్మ, సబ్జిమండి మహంకాళి దేవి అమ్మవార్ల బోనాల ఉత్సవాల బ్రోచర్‌ను సోమవారం దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రవాణాశాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బోనాల ఉత్సవాలకు సంబంధించిన రూ.11 లక్షల చెక్కును మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌లతో కలిసి దేవాలయాల కమిటీకి అందేశారు. అనంతరం మంత్రులు మాట్లాడారు. బోనాల ఉత్సవాలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విదంగా బోనాల పండుగకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయడంతో పాటు ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. బోనాల ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా సంబంధిత శాఖల అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. వీరి వెంట దేవాలయాల కమిటీ అధ్యక్షులు ప్యాట నందకిషోర్, ప్రధాన కార్యదర్శి కుడుముల రాకేష్, కోశాధికారి కట్ట శ్రీనివాస్, సలహాదారులు జలగరి వేణు, కట్ట నర్సింగ్‌రావు, అవుశెట్టి శ్యాంసుందర్, నీరంజన్‌బాబులు ఉన్నారు.

దీపా దాస్ మున్షీని కలిసిన పాతబస్తీ కాంగ్రెస్ నాయకులు

చార్మినార్, జూలై 8 ప్రభాతవార్త : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇంఛార్జీ దీపా దాస్ మున్షీని సోమవారం టిపిసిసి సీనియర్ వైస్ ప్రెశిడెంట్ జి.నిరంజన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పాతబస్తీకి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కలిశారు. బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ పులిపాటి రాహుల్ (రాజేష్), యూత్ కాంగ్రెస్ నాయకులు న్యాయవాదులు వెంకన్న, సునీల్ రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇంఛార్జీ దీపా దాస్ మున్షీని కలిసిన వారిలో ఉన్నారు.

నేడే అంగరంగ వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవం

అమ్మవారు..

అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పూజార్లు

మంచి నీటి సరఫరా పాయింట్లను పరిశీలిస్తున్న వాటర్‌వర్క్స్ అధికారులు హరిశంకర్, వంశీకృష్ణ

సంజీవరెడ్డి నగర్, జూలై 8, ప్రభాతవార్త

హైదరాబాద్‌లోని సుప్రసిద్ధ బల్కంపేట్ ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మూడు రోజుల పాటు జరిగే కళ్యాణోత్సవాల్లో భాగంగా సోమవారం మొదటి రోజు సందర్భంగా అమ్మవారిని పెళ్లికూతురుగా ఆలయ అర్చకులు ముస్తాబు చేశారు. పుట్టమన్ను తీసుకొచ్చి ఎస్.ఆర్.నగర్ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి ఎల్లమ్మ దేవస్థానానికి పెద్ద ఎత్తున ఒగ్గు కళాకారులు ఊరేగింపుతో ఎదుర్కోళ్ల ఉత్సవం నిర్వహించారు. మంగళవారం ఉదయం 9 గంటల నుంచి బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం ఘనంగా నిర్వహిస్తారు. 10వ తేదీ సాయంత్రం 6 గంటలకు పెద్ద ఎత్తున రథోత్సవం నిర్వహిస్తారు. దీంతో కళ్యాణ మహోత్సవాలు ముగుస్తాయి. ఈ కార్యక్రమానికి భారీగా భక్తులు తరలిరానున్న నేపథ్యంలో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ప్రత్యేక బస్సులు..

అమ్మవారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తుల కోసం ఆర్టీసి ప్రత్యేకంగా 80 బస్సులను నడపనుంది. ఆలయం చుట్టు పక్కల ప్రధాన రహదారులు అన్నీ మూసివేశారు. వాహనాల దారి మళ్లింపు చేపట్టారు. ఈ ఆంక్షలు 10వ తేదీ రాత్రి 8గంటల వరకూ ఉంటాయని పోలీసులు తెలిపారు.

నేటి నుంచి మూడు రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు..

బల్కంపేటలోని ఎల్లమ్మ కళ్యాణోత్సవం సందర్భంగా సోమవారం నుంచి 10వ తేదీ వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని నగర అదనపు పోలీసు కమీషనర్ (ట్రాఫిక్) పి.విశ్వ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిఎపారు. గ్రీన్ ల్యాండ్స్, అమీర్‌పేట కనకదుర్గా ఆలయం వైపు నుంచి సత్యం థియేటర్ మీదుగా ఫతేగనర్ వెళ్ళే వాహనాలు బల్కంపేట మీదుగా అనుమతించరు. గ్రీన్ ల్యాండ్స్, అమీర్‌పేట కనకదుర్గా ఆలయం నుంచి సత్యం థియేటర్ మీదుగా ఎస్సార్‌నగర్ టిజంక్షన్ నుంచి ఎడమవైపు మలుపు తీసుకుని ఎస్సార్‌నగర్ కమ్యూనిటీహాల్ కూడలి నుంచి కుడివైపు మలుపు తీసుకొని బీకే గూడ, శ్రీరామ్‌నగర్ ఎక్స్ రోడ్డు మీదుగా ఫతేనగర్ వైపు వెళ్లాల్సి ఉంటుంది. ఫతేనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జీ నుంచి బల్కంపేట మీదుగా వాహనాల రాకపోకలు ఉండవు. ఫతేనగర్ బ్రిడ్జీ మీదుగా అమీర్‌పేట వైపు వెళ్ళాల్సిన వాహనాలు బల్కంపేట బేగంపేట లింకు రోడ్డు మీదుగా తాజ్ వివంతా హోటల్ నుంచి యూటర్న్ తీసుకుని గ్రీన్‌ల్యాండ్స్ మీదుగా వెళ్లాలి. గ్రీన్‌ల్యాండ్స్ బకుల్ అపార్ట్‌మెంట్స్ ఫుడ్‌వరల్డ్ వైపు నుంచి ధరంకరం రోడ్డు మీదుగా వాహనాలు అనుమతించరు. సోనాబాయి ఆలయం, సత్యం థియేటర్ నుంచి యూటర్న్ తీసుకొని ఎస్సార్‌నగర్ టి జంక్షన్, ఎస్సార్‌నగర్ కమ్యూనిటీ హాల్, బీకేగూడ, శ్రీరామ్ నగర్ మీదుగా వెళ్లాలి. బేగంపేట కట్ట మైసమ్మ దేవాలయం నుంచి లింకు రోడ్డు మీదుగా బల్కంపేటకు వాహనాలు అనుమతించరు.

పార్కింగ్ స్థలాలుల..

ఆర్ అండ్ బి కార్యాలయం, నేచర్‌క్యూర్ ఆసుపత్రి, జీహెచ్ఎంసి గ్రౌండ్స్, పద్మశ్రీ అపార్ట్‌మెంట్స్ నేచర్ క్యూర్ ఆసుపత్రి రోడ్ సైడ్ వైపు, ఫతేనగర్ రైల్వే వంతెన కింద, పద్మశ్రీ అపార్ట్‌మెంట్స్ నుంచి ఆర్ అండ్ బి కార్యాలయం వైపు పార్కింగ్ స్థలాలను కేటాయించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగినా సహాయం కోసం 90102 03626కు ఫోన్ చేయవచ్చన్నారు.

భక్తులకు మంచినీటి సరఫరాకు ఏర్పాట్లు..

బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం నేడు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనార్థం క్యూ లైన్‌లో వచ్చేటువంటి లక్షలాది మంది భక్తులకు త్రాగునీటి సరఫరా చేసే పాయింట్లను వాటర్ వర్క్స్ జీఎం హరిశంకర్, డీజీఎం వంశీ కృష్ణ, సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా హరిశంకర్ మాట్లాడుతూ అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులకు వాటర్ బాటిల్స్‌ను వాటర్ ప్యాకెట్స్‌ని అందజేస్తూ అందరికీ త్రాగునీటిని అందిస్తామన్నారు.

నేటి నుంచి మద్యం షాపులు బంద్..

ఎస్సార్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేటి నుంచి రెండు రోజుల పాటు మద్యం షాపులఉ మూతపడనున్నాయి. బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగా రెండు రోజుల పాటు మద్యం షాపులు మూసివేయనున్నారు. ఈ నెల 9వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 11వ తేదీ ఉదయం 6 గంటల వరకు ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్ని మద్యం షాపులు, బార్ అండ్ రెస్టారెంట్‌లు మూసివేయనున్నట్లు పోలీస్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

ఆక్రమణదారులపై రెవెన్యూ అధికారుల కొరడా

నార్సింగి, జూలై 8 ప్రభాతవార్త : ప్రభుత్వ భూముల ఆక్రమణదారులపై గండిపేట మండల రెవెన్యూ అధికారులు కొరడా ఝుళిపించారు. తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... గండిపేట మండలంలోని హిమాయత్ సాగర్ సర్వే నెంబర్ 37.లోని 1200 గజాలు, కిస్మత్‌పూర్ సర్వే నెంబర్ 132.లో ఉన్న ప్రభుత్వ స్థలంలో కొందరు స్థానికులు అక్రమంగా షెడ్లు నిర్మించారు. సర్కారు భూమిని కబ్జా చేసిన విషయంను నిర్ధారించుకొని పోలీసుల బందోబస్తుతో సోమవారం ఉదయం సంఘటనా స్థలాకి వెళ్లిన రెవెన్యూ సిబ్బంది జేసీబీల సహయాంతో అక్రమ షెడ్లను తొలగించివేశారు. అడ్డుకునేందుకు వచ్చిన వారిపై రాజేంద్ర నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు వారిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భూముల జోలికి వస్తే జైలుకు వెళ్లక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు తాము విధులు నిర్వహిస్తున్నామని, తామున్నన్ని రోజులు ఎంతటి వారైనా సర్కారు భూముల వద్దకు రావద్దని హెచ్చరించారు. కబ్జాదారులపై కఠినంగా వ్యవహరిస్తున్నామని, ప్రభుత్వ భూముల పరిరక్షణకు పక్కబ్బంధీగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రభుత్వ భూములు భావి తరాల అవసరాల కోసం ఉపయోగపడుతాయని, వాటి రక్షణకు తాము పూర్తి సంసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కబ్జాదారులపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. ప్రజలు సైతం మీ చుట్టు పక్కల ఎక్కడ ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నా వెంటనే మా దృష్టికి తీసుకు రావాలని, మాకు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

లింకు రోడ్ల ద్వారా ట్రాఫిక్ సమస్యను తగ్గించవచ్చు -ఎమ్మెల్యే వివేకానంద

జగద్గిరిగుట్ట, జూలై 8, ప్రభాతవార్త : 126 జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి భూదేవి హిల్స్‌లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు భూదేవి హిల్స్ హైటెన్షన్ లైన్ మీదుగా నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా భూదేవి హిల్స్, లెనిన్‌నగర్‌లలో మిగిలిపోయిన అండర్ గ్రౌండ్ పనులు, విద్యుత్ లైన్ మరమ్మత్తు పనులు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగద్గిరిగుట్ట ప్రజలకు భూదేవిహిల్స్ మీదుగా నూతన రోడ్డు నిర్మాణం చేపట్టడం ద్వారా కూకట్‌పల్లికి వెళ్లే రహదారిపై ట్రాఫిక్ రద్దీని తగ్గించవచ్చని, ఈ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు అధికారులు వెంటనే వ్యయ ప్రణాళికలు రూపొందించి వీలైనంత త్వరగా పనులు చేపట్టి ప్రజలకు వినియోగంలోకి తేవాలన్నారు. అలాగే విద్యుత్ లైన్ మరమ్మత్తు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

ఇరిగేషన్‌లో జనరల్ బదిలీలు లేకపోవడంపై ఏఈఈల ఆందోళన

-మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఈఎన్‌సిలకు వినతిపత్రం అందజేత

ఈఎన్‌సీతో ఫోన్లో మాట్లాడుతున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, చిత్రంలో బండి శ్రీనివాస్, నాగరాజు తదితరులు

హైదరాబాద్, జూలై 7, ప్రభాతవార్త: నీటిపారుదల శాఖలో జనరల్ ట్రాన్స్‌ఫర్ ఎలాంటి ముందడుకు లేకపోవడంతో శాఖలోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఆందోళన చెందుతున్నారు. ఒకే యూనిట్‌లో 10-12 ఏళ్లనుంచి ఎటువంటి బదిలీలు లేక పనిచేస్తున్న వారికి ఈసాధారణ బదిలీల జీవో ఒక ఊరటను కల్పించగా ఆశాఖలో సాధారణ బదిలీలు చేయమని ఉన్నతాధికారులు చెప్పడంతో పలు జిల్లాలనుంచి వచ్చిన ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈమేరకు సోమవారం అసోసియేషన్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, ఎల్.నాగరాజుల ఆధ్వర్యంలోని ప్రతినిధుల బృందం నీరుపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసింది. ఈసందర్భంగా మంత్రి స్పందిస్తూ వెంటనే ఇంజనీర్‌ఇన్ ఛీఫ్ (ఫరిపాలన)కు ఫోన్ చేసి బదిలీల ప్రక్రియ వెంటనే చేపట్టాలలని కోరడం జరిగింది. ఈసందర్భంగా బండి శ్రీనవాస్ మాట్లాడుతూ ఇప్పుడు సాధారణ బదిలీలు జరగకపోతే ఎప్పుడు చేసానతరో,ఎలాచేస్తారో తెలియక ఇంజనీర్లు ఆదోళన చెందుతన్నారు. కావున ఈఎన్‌సి దృష్టి సారించి బదిలీల ప్రక్రియ ప్రారంబించాలని అన్నారు. ఏఈఈల సమస్యలను పట్టించుకోకపోతే త్వరలో భారీఎత్తున ఆందోళన చేయనున్నట్లు తెలిపారు. అలాగే ట్రాన్స్‌ఫర్స్‌తోపాటు పెండింగ్‌లో ఉన్న వివిధ సమస్యలైన ప్రమోషన్లు, టిఏబిల్స్‌వంటివి కూడా పరిష్కరించాలని కోరడం జరిగిదంని పేర్కొన్నారు.

సంప్రదాయ నృత్యాలన్నీ భగవంతుడిని ఆరాధిస్తూ కొనసాగుతాయి

-కూచిపూడి నృత్యగురువు జిఎస్.వాసు

చిక్కడపల్లి జూలై 8 ప్రభాతవార్త: భారతీయ సంప్రదాయ నృత్యాలన్నీ భగవంతుడిని ఆరాధిస్తూ కొనసాగుతాయని కూచిపూడి నృత్యగురువు, శివశక్తి కూచిపూడి ఆర్ట్స్ అకాడమి జి.ఎస్.వాసు అన్నారు. సోమవారం ప్రముఖ కూచిపూడి నృత్యగురువు జిఎస్.వాసు శిష్యబృందం నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు అందరిని మంత్రముగ్ధులను చేసింది. శివశక్తి కూచిపూడి ఆర్ట్స్ అకాడమి అధినేత జి.ఎస్.వాసు నిర్వహణలో సాగిన ఈ నృత్య ప్రదర్శనలో కళాకారులు అద్భుతంగా ఆయా అంశాల ఆధారంగా ప్రదర్శన నిర్వహించారు. వివిధ అంశాలకు కూచిపూడి నృత్యకళాకారలు పలికించే భావాల్లో ఆ భగవతున్ని సాక్షాత్కరిస్తారన్నారు. ఈ సందర్భంగా నృత్యకళాకారులు సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పారు.

సంగీతకారుల సంక్షేమాన్ని ప్రభుత్వం పట్టించుకోవాలి

చిక్కడపల్లి, జూలై 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో గాయకులు సంగీతకారులు, అన్ని సాంస్కృతిక రంగానికి చెందిన వారి సంక్షేమాన్ని ప్రభుత్వం స్పందించి ప్రత్యేక దృష్టిని సారించాలని తెలంగాణ కల్చరల్ ఆర్గనైజర్స్ ఫోరం రాష్ట్ర సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు సమర్పించిన వినతిపత్రంలో కోరింది. సోమవారం అశోక్‌నగర్ పీపుల్స్ పార్కు వద్ద ఉన్న ఫోరం ప్రతినిధి గోర్తి చంద్రశేఖర్ ఈ మేరకు మంత్రికి అందించిన వినతిపత్రానికి సంబంధించిన ప్రతులను పత్రికలకు విడుదల చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ నగరానికి తమప్రతిభను ప్రదర్శించేందుకు వచ్చే కళాకారుల కోసం ఒక భవనాన్ని ఏర్పాటు చేయాలని, ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో కళాకారుల కుటుంబాలను రక్షించడానికి రాష్ట్రంలోని కళకారులందరికీ 'గ్రూప్ ఇన్స్యూరెన్స్' వర్తింపచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా హైదరాబాద్ నగరంలో అన్ని ఆడిటోరియంలలో అద్దెను తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని కొరారు. గత నెల 27న నూతనంగా ఫోరం ఏర్పాటు చేసుకున్నామని, విశ్రాంత ఐఏఎస్ అధికారి కె.వి.రమణాచారి ప్రారంభించారని వివరించారు.

ఆటో డ్రైవర్ల డిమాండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి

సైఫాబాద్, జులై 8 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్లు సుదీర్ఘ కాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది ఆటో డ్రైవర్లు సోమవారం హిమాయత్ నగర్‌లోని వై జంక్షన్‌లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. తెలంగాణ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో ఆనేక మంది ఆటో డ్రైవర్లు వై జంక్షన్‌లో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం మాట్లాడుతూ ఆటో కార్మికుల డిమాండ్లపై కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కమతం యాదగిరి, కొంరెల్లి బాబు,బిక్షపతియాదవ్, ఎం.డి.ఓమర్‌ఖాన్, షేక్ లతీఫ్ పాల్గొన్నారు.

రూ.5కోట్ల విలువైన మాదకద్రవ్యాలు ధ్వంసం

హైదరాబాద్, జూలై 08, ప్రభాతవార్త: రాచకొండ పోలీసులు భారీ ఎతున మత్తు పదార్థాలను ధ్వంసం చేశారు. వేరు వేరు కేసుల్లో జప్తు చేసిన భారీ మొత్తంలో ఉన్న గంజాయి వంటి మత్తు పదార్థాలను సమూలంగా నిర్మూలించే చర్యలో భాగంగా జనసంచారానికి దూరంగా వాటిని ధ్వంసం చేసినట్లు రాచకొండ పోలీసులు తెలిపారు. కమీషనర్ తరుణ్‌జోషి ఆధ్వర్యంలో నియమించబడిన డ్రగ్ డిస్పోజల్ కమిటీ, యాదగిరి భువనగిరి జిల్లా తుక్కాపూర్ గ్రామం వద్ద నిర్మానుష్య ప్రదేశంలో గల గోడౌన్‌లో రూ.5,03,31,483 విలువ చేసే 3,891 కిలోల మత్తు పదార్థాలను నిప్పుల కొలిమిలో వేసి కాల్చేశారు. గత ఏడాది రాచకొండ కమీషనరేట్ పరిధిలోని 23 పోలీస్ స్టేషన్లలో నమోదయిన 106 డ్రగ్స్ కేసుల్లో ఈ మత్తు పదార్థాలు పట్టుబడ్డాయని తెలిపారు. అందులో గంజాయి, లిక్విడ్ ఓపియం, పాపీ స్ట్రా, మెఫెడ్రోన్, చారాస్, చాక్లెట్ వీడ్, హాషిష్ ఆయిల్, ఎస్‌టసీ మాత్రలతో పాటు పొడురు తదితర మాదకద్రవ్యాలు ఉన్నట్లు వెల్లడించారు.

మాజీ సిఎం వైఎస్ఆర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

డా.వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న అభిమానులు, నాయకులు

డా.వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

రోగులకు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నేతులు.

వైఎస్ఆర్ సేవలు అమోఘం

కంటోన్మెంట్,జూలై 8 ప్రభాతవార్త: మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉభయ రాష్ట్రాల అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. వైఎస్ఆర్ 75వ జయంతిని పురస్కరించుకొని రెజిమెంటల్ బజార్‌లో ఏర్పాటు చేసిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిర్రబోయిన సంతోష్ యాదవ్, బాబురావ్, ముదిరాజ్, అల్లాడి గౌరి శంకర్, నందికంటి రవి, శ్రీనాథ్, ఆర్.డి.నాగేశ్, జూడ్, తాటికాయల యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

1వ వార్డు బాపూజీ నగర్‌లో...

తెలుగు రాష్ట్రాలకు మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు ఎనలేనివని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. వైఎస్ఆర్ 75వ జయంతిని పురస్కరించుకొని 1వ వార్డు బాపూజీ నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిరాజ్,అజిత్, శ్రీకాంత్, వరప్రసాద్, పాఠశాల హెచ్ఎం.ఆశీర్వాధం తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్ మున్సిపల్‌లో..

నిజాంపేట్, జూలై 8, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్‌లో డా.వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానులు, సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్‌లు విచ్చేసి డా.వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబ శివారెడ్డి, కుమార్‌రెడ్డి, డా.వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానులు వెంకటేష్, భాస్కర్‌రెడ్డి, నారాయణరెడ్డి, రామకృష్ణరెడ్డి, ఏవిరెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ బోర్డు టెంపుల్ వద్ద...

డా.వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా హౌసింగ్ బోర్డు టెంపుల్ బస్టాండ్ నందు సోమవారం భారీగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా డా.వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎపార్టీ నాయకులు, కార్యకర్తలు డా.వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

కార్వాన్ నియోజకవర్గంలో..

మెహిదీపట్నం, జులై 08, ప్రభాతవార్త : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు సోమవారం కార్వాన్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజవర్గ ఆపార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్వాన్ పన్నిపుర ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కావూరి వెంకటేష్, కార్వాన్ డివిజన్ అధ్యక్షులు జగన్‌గౌడ్, దుర్గాప్రసాద్, నర్మదా, పద్మ, సంతోస్ గౌడ్, ప్రవీణ్‌చారి, తిరుపతిలు ఉన్నారు.

కెపిహెచ్‌బి కాలనీలో

కెపిహెచ్‌బి కాలనీ, జూలై 8, ప్రభాతవార్త : దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు సోమవారం కెపిహెచ్‌బి కాలనీలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కెపిహెచ్‌బి కాలనీ టెంపుల్ బస్‌స్టాప్‌లో ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రీతంరెడ్డి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి వైఎస్ ఆర్ చేసిన సేవలు ఎన్నటికీ ప్రజలు మర్చిపోరని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కొనియాడారు. సోమవారం రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఆయనకు నియోజకవర్గ నియెజకవర్గ వ్యాప్తంగా కెపిహెచ్‌బి కాలనీలోని వైఎస్సార్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కీర్తించారు. కెపిహెచ్‌బి కాలనీ బస్టాండ్ వద్ద కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన వైఎస్ జయంతి వేడుకల్లో బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో

కూకట్‌పల్లిలోని భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రాంత ఆషాడమాస బోనాలు, గోరింటాకు ఉత్సవాలు కూకట్‌పల్లిలోని ఇందిరా చంద్రశేఖర్ హాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సైకలాజిస్ట్ అరుణ, డాక్టర్ కీర్తిన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే ఈ కార్యక్రమానికి భారత్ వికాస్ పరిషత్ సీనియర్ సభ్యులు అశ్విని సుబ్బారావు, సిహెచ్ హనుమంతరావు, కెఎస్‌విఆర్ ప్రసాద్, సృజన, సిహెచ్ రాజేశ్వరరావు, నరేంద్ర కృష్ణ తదితరలు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో..

శేరిలింగంపల్లి, జులై 8 ప్రభాతవార్త : పేద ప్రజల గుండెచప్పుడు,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అఖరిశ్వాస వరకు పనిచేసిన మహానేతగా అందరి మనస్సుల్లోనూ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కొలువుంటారని శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆయా డివిజన్లలో దివంగత నేత, స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప సొసైటిలోని వైఎస్ఆర్ విగ్రహానికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జే.కుసుమ కుమార్,ఎంబీసీ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ జెరిపాటి జైపాల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు,ఇతర పార్టీ శ్రేణులతో కలసి శేరిలింగంపల్లి కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహిపాల్‌యాదవ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు సురేశ్ నాయక్, వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు బాష్పక యాదగిరి, ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్,నాయకులు ఏకాంత్‌గౌడ్, ఆనంద్, నగేశ్‌నాయక్, వెంకటేశ్‌యాదవ్, గోపాల్ నాయక్, వెంకన్న, పట్వారీ శశిధర,బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

స్వర్గీయ వైఎస్ఆర్ జయంతి వేడుకలలో పాల్గొన్న జగదీశ్వర్‌గౌడ్,ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కుసుమకుమార్ తదితరులు

చోరీలకు పాల్పడుతున్న నలుగురి అరెస్టు

సరూర్‌నగర్, జూలై 8 ప్రభాతవార్త: రాత్రి వేళల్లో ఇంటి తాళాలు విరగ్గొట్టి చోరీలు చేసే నలుగురిని మీర్‌పేట్ పోలీసులు అరెస్టు చేసి సుమారు రూ.12 లక్షల విలువ చేసే సొత్తును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నలుగురిలో ఒక బాల నేరస్తుడు కూడా ఉన్నాడు. సోమవారం మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో వనస్థలిపురం ఎసిపి కాశీరెడ్డి మీర్‌పేట్ డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ గౌరీ నాయుడు, డిఎస్ఐ రాంబాబు తదితరులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. ఎసిపి కథనం ప్రకారం ఉప్పల్ ఫీర్జాదీగూడకు చెందిన వల్లెపు జితేందర్ (20), ఉప్పల్ స్వరూప్‌నగర్‌కు చెందిన రాపోలు చందు (21), ఉప్పల్ బీరప్పగడ్డకు చెందిన రాపోలు శ్రీశైలం (34)తో పాటు ఒక బాల నేరస్తుడు గత నెల 28న బడంగ్‌పేట్ మారుతీనగర్‌కు చెందిన చింతోజు రమేష్ ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలు, నగదు చోరీ చేశారు. దీంతో కేసును నమోదు చేసుకున్న మీర్‌పేట్ పోలీసులు సిసి పుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వీరిలో శ్రీశైలం మినహా ముగ్గురికి దొంగతనాలు చేసే అలవాటు ఉంది. జితేందర్‌పై ఒకటి, చందుపై తొమ్మిది, బాల నేరస్తుడిపై 9 కేసులు ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ మేరకు వారి వద్ద నుండి రూ.12 లక్షల విలువ చేసే 125 గ్రాముల బంగారం, 450 గ్రామాలు వెండి, ఒక మోటార్ సైకిల్‌తో పాటు ఇంటి తాళాలు విరగ్గొట్టడానికి ఉపయోగించు ఇనుప రాడ్డును స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో వారిని సోమవారం రిమాండ్‌కు పంపారు. కాగా నిందితుల అరెస్టు, సొత్త రికవరీలో చాకచక్యంగా వ్యవహరించిన డిఐ గౌరీ నాయుడు టీంను ఎసిపి కాశీరెడ్డి అభినందించారు.

షరతులు పేరుతో డబ్బు గుంజుతున్నారు

-సైబర్ దొంగల కొత్త స్కీమ్

హైదరాబాద్, జూలై 08, ప్రభాతవార్త: ఆన్‌లైన్ దోపిడీల్లో రోజుకో పంథా ఎంచుకునే సైబర్ నేరస్థులు కండీషన్ పెట్టి మరీ బాధితుల నుంచి డబ్బు గుంజుతున్నారు. పెట్టుబడుల వలతో బాధితులను మోసం చేసే వీళ్ళు, కొరత పడిన డబ్బు కట్టమనీ, లేదా పెట్టుబడి వెనక్కివ్వబడదంటూ మభ్యపెడుతున్నారు. దాంతో పరిస్థితి అగమ్యగోచరమై బాధితులు దిక్కుతోచక అవస్థపడుతున్నారు. సైబర్ క్రైం పోలీసుల వివరాల ప్రకారం, నగరానికి చెందిన ఒక ప్రైవేటు ఉద్యోగి(40) వాట్సాప్ ద్వారా వచ్చిన భోగస్ సందేశం ద్వారా సైబర్ దొంగల వలలో పడ్డాడు. బ్లాక్ ట్రేడింగ్, ఐపిఒ ట్రేడింగ్ పేరుతో బాధితుడిని 85 మంది గల మోతీలాల్ ఓస్వాల్ స్ట్రాటజీ వాట్సాప్ గ్రూప్‌లో చేర్చి అతడి చేత ఒక నకిలీ యాప్‌ను ఇన్‌స్టాల్ చేయించారు. అనంతరం అతడి యాక్సిస్ బ్యాంక్ ఖాతాను ఆ యాప్‌కు జోడించారు. బాధితుడి వద్ద నుంచి విడతల వారీగా రూ.7,89,000 పెట్టుబడి పెట్టించిన సైబర్ దొంగలు కొంత లాభాలు విత్‌డ్రా చేసుకునే సౌలభ్యం కల్పించారు. అలా 10వేల షేర్లను కొనుగోలు చేశాడు బాధితుడు. అనంతరం అతడికే తెలియకుండా 1,95,000 షేర్లను కొనుగోలుకు ఆర్డర్ పెట్టారు. అది ఆటోమేటిక్‌గా కొనుగోలు చేయబడి ఖాతా నుంచి డబ్బు కట్ అవుతుందని బాధితుడికి చెప్పారు. కాగా బాధితుడి ఖాతాలో సరిపడినంత నిధులు లేకపోవడంతో కొరత పడిన డబ్బు జమ చేయమనీ, లేదంటే ఇప్పటివరకూ అతడి ఖాతా నుంచి బదిలీ అయిన రూ.7లక్షల డబ్బు వెనక్కి రాదని, స్టాక్ మార్కెట్‌లో మిగిలిపోతుందని నమ్మబలికారు. అతడిని ఆన్‌లైన్ లోన్ తీసుకుని తమకు డబ్బు జమ చేయమని ఒత్తిడి చేశారు. వారు వ్యవహరించిన తీరు చూసి అనుమానించిన బాధితుడు తన పెట్టుబడి వెనక్కి పంపమని అడుగగా, నిందితులు అతడిని బ్లాక్ చేసి పత్తా లేకుండా పోయారు. దాంతో బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించగా, ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

యువతను ప్రోత్సహించేందుకే "జామ్‌జంక్షన్" పోటీలు

-సినీ దర్శకులు మారుతి

పోటీల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మారుతి, అనిల్‌కుమార్, శ్రీ తదితరులు

హైదరాబాద్, జూలై 8, ప్రభాతవార్త: నగరంలో ప్రతిసిద్ధిగాంచిన మ్యూజికల్ బ్యాండ్స్‌ను ప్రోత్సహించేందుకు "జామ్ జంక్షన్"పేరుతో ఉత్సాహ భరిత పోటీని నిర్వహిస్తున్నట్లు దర్శకుడు మారుతి తెలిపారు. బంజారాహిల్స్‌లోని ప్రసాద్‌ల్యాబ్‌లో జామ్ జంక్షన్ పక్కా రీజనల్ కార్యక్రమం పోస్టర్‌ను ఆయన సీనీ నిర్మాత ఎస్‌కెఎన్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా దర్శకుడు మారుతి మాట్లాడుతూ మారుతీ టీం ఆర్ట్స్‌శ్రీ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. నగరంలో ప్రస్తుతం మ్యూజికల్ బ్యాండ్ ట్రెండ్ కొనసాగుతుందని ఈకార్యక్రమంలో ఏమ్యూజికల్ బ్యాండ్ జరుగుతుందో తెలుసుకుని చాలామంది అక్కడి వెళ్తున్నారని అలాంటివారిని మరింత ప్రోత్సహించేందుకు ఓమంచి పోటీ పెడితే బాగుంటుందని ఆలోచనతో ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 6వ తేదీన హైటెక్స్‌లో ఈకార్యక్రమంలో ఈపోటీ జరగనున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నగరంలోని ప్రధాన బ్యాండ్‌లు పాల్గొంటాయని వెల్లడించారు. ఇండియాలోని తొలిసారిగా రీజనల్ మ్యూజికల్ బ్యాండ్ పోటీలు స్థానిక బాషల్లో నిర్వహిస్తున్నామని త్వరలోనే ఇతర భాషల్లో కూడా వీటిని నిర్వహిస్తామని అన్నారు. కొత్తటాలెంట్ ఎంకరేజ్ చేసేందుకు ఇది మంచి వేదిక అన్నారు. ఈకార్యక్రమంలో దర్శకుడు అనిల్‌కుమార్, శ్రీఈవెంట్ ఫౌండర్ శ్రీ తదరులు పాల్గొన్నారు.

బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లో ఎమ్మెల్యే పాదయాత్ర

పాదయాత్రలో స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

హైదరాబాద్, జులై 8 ప్రభాతవార్త: అంబర్‌పేట నియోజకవర్గంలోని బాగ్ అంబర్‌పేట డివిజన్‌లోగల పలు బస్తీలలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, డివిజన్ కార్పోరేటర్ పద్మావెంకటరెడ్డి కలిసి సోమవారం పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర పోచమ్మ బస్తీ, కురుమ బస్తీలో జరిగింది. పాదయాత్రలో సిసి రోడ్లుల ప్యాచ్ వర్క్ పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులన ఆదేశించారు. అలాగే ప్రజలకు బస్తీలో స్వచ్ఛమైన మంచినీరు అందించాలని, వీధి దీపాలను పరిశీలించి మరమ్మత్తులు చేయాలని, లేని చోట్ల కొత్త దీపాలను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. బిఆర్ఎస్ నాయకులు బొట్టు శ్రీను తల్లికి ఇటీవల యాక్సిడెంట్ జరగడంతో ఆమె ఇంటికి ఎమ్మెల్యే వెళ్ళి పరామర్శించారు. ఈ పాదయాత్రలో వివిధ శాఖల అధికారులు హేమలత, సౌమ్య, ప్రవీణ్, మజీద్, చంద్రమోహన్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాతావరణ కాలుష్యంను తగ్గిదాం : ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, జూలై 8 ప్రభాతవార్త : వన మహోత్సవంలో పాల్గొందా... వాతావరణ కాలుష్యంను తగ్గిద్దామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మణికొండ మున్సిపల్ అనంత పద్మనాభ స్వామి ఆలయవ ద్ద చైర్మన్ కస్తూరి నరేందర్, ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే వన మహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ చెట్లు అధికంగా ఉంటాయో అక్కడ వర్షాలు అధికంగా కురుస్తాయన్నారు. వాతావరణంలోని విషపూరిత వాయువులను చెట్లు తీసుకొని జీవకోటికి అవసరమైన ప్రాణవాయువు(ఆక్షీజన్)ను విడుదల చేస్తాయన్నారు. నగరాలలోని ప్రజలు పెద్ద పెద్ద చెట్లు క

నాటిన ప్రతి మొక్కను పరిరక్షించాలి

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

మొక్కలు నాటిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

సంజీవరెడ్డి నగర్, జూలై 8, ప్రభాతవార్త

నాటిన ప్రతి మొక్కను పరిరక్షించాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. వన మహో త్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం సనత్‌నగర్ బస్టాండన వద్ద గల పార్క్‌లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్య తగా భావించి విరివిగా మొక్కలను నాటాలని అన్నారు. పచ్చదనం పెం పొందిం చడం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చని వివరించారు. పార్క్‌లతో పాటు బస్తీలు, కాలనీలలో కూడా మొక్కలను నాటడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావ రణం ఏర్పడు తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మి, హార్టికల్చర్ అధికారి జ్యోత్స్నాదేవి, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్‌రెడ్డి, కాలనీ వాసులు హర్‌పాల్‌సింగ్, రాజు, ఇబ్రహీం, నాయకులు ఖలీల్, యాదగిరి, కరుణా కర్‌రెడ్డి, గోపిలాల్ చౌహాన్, సురేష్ యాదవ్, జమీర్, సమి ఉల్లా పాల్గొన్నారు.

కంటోన్మెంట్ అభివృద్ధికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే శ్రీగణేష్

రెజిమెంటల్ బజార్‌లో రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్,కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

కంటోన్మెంట్,జూలై 8 ప్రభాతవార్త:

కంటోనె మ్మంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల ను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. సోమవారం రెజిమెంటల్ బజార్‌లో లక్షలాది రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న సీసీ రోడ్డు పనులను మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపికతో కలిసి ప్రారంభించారు. అనంతరం పరిసర ప్రాంతాల్లో ఆయన పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ నాయకులు అల్లాడి గౌరి శంకర్, బాబురావ్ ముదిరాజ్, బోయిన సంతోష్ యాదవ్, బద్రి నాథ్ యాదవ్, నంది కంటి రవి, శ్రీనాథ్, ఆర్.డి.నాగేశ్ యాదవ్, తాటి కాయల యేసు రత్నం, డి. బాబురావ్, రసీద్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నర్సింహ్మ ముది రాజ్, బిజెపి నాయకులు పిట్ల నాగేశ్ పాల్గొన్నారు.

న్యాయవాదులకు హెల్త్ కార్డుల పంపిణీ

ముషీరాబాద్, జూలై 8, ప్రభాతవార్త:

తెలంగాణ న్యాయవాదులకు తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్ ద్వారా ఆరోగ్య భీమా కార్డులు పంపిణీ చేశారు. సోమవారం రంగా రెడ్డి జిల్లా కోర్టు ఆవరణ లో జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు వై.కొండల్‌రెడ్డి, పులిగారి గోవర్ధన్‌రెడ్డి, జి.రామారావుల చేతుల మీదగా బార్ కౌన్సిల్ సభ్యులకు కార్డులు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య భీమా కార్డులతో న్యాయ వాదులు రెండు లక్షల వరకు ఉచిత వైద్య సౌకర్యాన్ని పొందవచ్చునని తెలిపారు. ఈ పథ కం ద్వారా రంగారెడ్డి జిల్లాలో దాదాపు 8వేల మంది న్యాయవాదులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

వజ్రం కంటే విలువైనది పుస్తకం : ఎమ్మెల్యే కేపీ వివేకానంద

జగద్గిరిగుట్ట, జూలై 8, ప్రభాతవార్త

వజ్రం కంటే విలువైనది పుస్తకమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. సోమవారం 126 జగద్గిరిగుట్ట షిర్డీ హిల్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డా.బి.ఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ గ్రంథాలయ నిఆర్మణదాత దాసు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దైనందిన జీవితంలో మానసిక ప్రశాంతతను పొందేందుకు మంచి పుస్తకం ఎంతగానో ఉపయోగపడ తుందన్నారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్ జగన్, శ్రీ వేంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సీని యర్ నాయకులు ఎత్తరి మారయ్య, యేసురత్నం, ఇందిరాగౌడ్, విఠల్, బ్రహ్మానంద చారి, భద్రప్ప, జైహింద్ రాంబాబు, అనిల్, ఎస్‌రాజు, కరుణాకర్, నాగేష్, ఎస్.మహేందర్, స్వామిదాసు, ప్రభాకర్, నరేందర్, శ్రీసాయి రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ షిరిడీ హిల్స్ అధ్యక్షులు సిహెచ్.దాసు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంద్రశేఖర్, కోశాధికారి ఎం.శేషు, బస్తీవాసులు పాల్గొన్నారు.

సిఐకి శుభాకాంక్షలు తెలిపిన భాస్కర్‌రెడ్డి

వివేకానందనగర్ కాలనీ, జూలై 8, ప్రభాతవార్త

కూకట్‌పల్లి నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన కె.ముత్తును ఓసి సంఘం ప్రధాన కార్యదర్శి యర్రదొడ్డి భాస్కర్‌రెడ్డి సోమవారం మర్యాదపూర్వకం గా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని, అదేవిధంగా పౌరులు కూడా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి నివాళులర్పించిన కొలన్ హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్, జూలై 8, ప్రభాతవార్త

